AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: sp.tg@ssssoindia.org

**Cir.No.09/2025/SP/TS** **Date: 02-04-2025**

# నూతన సమితి ఏర్పాటు చేయుట

ఆత్మీయ జిల్లా/ కార్య నిర్వాహక అధ్యక్షులకు,

ప్రేమపూర్వక సాయిరాం.

స్వామివారి శతజయంతి వేడుకలలో భాగంగా కొత్త కుటుంబాలను సంస్థకి పరిచయం చేయడం, సంస్థ వ్యాప్తి పై ప్రత్యేక దృష్టి సారించడం ముదావహమే. అయినప్పటికీ నూతన సమితి ఏర్పాటు చేయుటకు కనీస అర్హతలు పూర్తి చేయవలసి ఉంటుందని మనమందరం గుర్తుంచుకోవాలి.

## నూతన సమితి ఏర్పాటు చేయుటకు కావలసిన అర్హతలు:

1. నూతన సమితి ప్రతిపాదిస్తున్నపుడు కనీసం 9 కుటుంబాలు స్వామివారి బాటలో ఉండి ఉండాలి.
2. ముందుగా ఈ గ్రామంలో / పట్టణంలో / ప్రదేశములో భజన మండలి ఉండి, భజన, బాలవికాస్ కార్యక్రమాలు చక్కగా నిర్వహింపబడుతూ ఉండాలి.
3. అట్టి ఆక్టివ్ భజన మండలిని సమితిగా మార్చుటకు ప్రతిపాదించుటకు ముందు ఈ క్రింది అంశములు ఆ గ్రామంలో / పట్టణంలో / ప్రదేశములో దీర్ఘకాలంగా నిర్వహిస్తున్నారా లేక భవిష్యత్తులో నిర్వహించే సామర్థ్యం ఉన్నదా పరిగణనలో తీసుకోవాలి.

| | | |
|---|---|---|
| **a)** | భజన | : కనీసం వారానికి ఒకసారి. |
| **b)** | బాలవికాస్ | : కనీసం 15 రోజులకు ఒకసారి |
| **c)** | నారాయణ సేవ | : కనీసం 15 రోజులకు ఒకసారి |
| **d)** | నగర సంకీర్తన | : కనీసం 15 రోజులకు ఒకసారి నిర్వహించాలి. |
| **e)** | స్టడీ సర్కిల్ | : కనీసం నెలకొకసారి |

f) సాధనా శిబిరం : కనీసం మూడు నెలలకొకసారి నిర్వహించాలి.

g) సత్సంగం : కనీసం నెలకు ఒకసారి నిర్వహించాలి.

జిల్లా అధ్యక్షులు, జిల్లా సమన్వయకర్తలు కలసి నిర్ణయం తీసుకోవాలి. 'A' అను సమితి నుండి 'B' సమితిని వేరుచేసి, నూతనంగా ఏర్పాటు చేసినపుడు 'A' సమితి కూడా సజావుగా దీర్ఘకాలికంగా కొనసాగింప బడాలి. రాష్ట్ర అధ్యక్షుల దృష్టికి ముందు తీసుకువెళ్లి, అనుమతి తీసుకోవాలి.

నిర్జీవమైన భజన మండలిలు, సమితిలను పునరుత్తేజం చేయుటపై దృష్టి సారించాలి. ఒక సమితి నుండి రెండవ సమితిని వేరు చేసినపుడు రెండు సమితీలు దీర్ఘకాలంగా సజావుగా నిర్వహింపబడేలా ఉంటే మాత్రమే, నూతన సమితి ఏర్పాటు ప్రతిపాదించాలి.

గమనిక: నూతన సమితిగా పరిమాణం చెందుటకు ముందు తప్పనిసరిగా అది భజన మండలి / భజన యూనిట్ అయి ఉండాలి.

ప్రేమతో,
సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావు